# <u>పత్రికా ప్రకటన</u>

తేది: 11.01.2023

ద్రావిడ విశ్వవిద్యాలయ బాల్‌బ్యాడ్మింటన్ (పురుషుల) జట్టు 10 మంది క్రీడాకారులతో ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొననున్నారు. కర్ణాటక రాష్ట్రం మంగళూరు యూనివర్శిటీ, మంగళూరు ఆధ్వర్యంలో 13.01.2023 నుండి 17.01.2023 వరకు జరిగే పోటీల్లో ద్రావిడ విశ్వవిద్యాలయ జట్టు వివిధ జట్లతో తలపడనుందని ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ విభాగాధిపతి ఆచార్య ఆర్.యశోద తెలిపారు.

బుదవారం వర్శిటీ జట్టుకు ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి కరచాలనం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. వర్శిటీ తరపున అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ ఆచార్య ఎస్.కరీముల్లా, ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**

